ప్రజాశక్తి
సోమవారం 27 నవంబర్ 2023 5 కర్నూలు

పెద్దలకు అసైన్డ్ భూములు

- క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వ యత్నం
- మార్కెట్ విలువకు రెండున్నర రెట్లు చెల్లిస్తే భూ హక్కు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వం తమ అనుయా యులకు, పెత్తందార్లకు భూములు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. పేదల ముసుగులో గ్రామాల్లోని భూ స్వాములు, బడాబాబులు, పెత్తందార్లకు ఆయా భూములను కట్టబెట్టేందుకు ప్రభుత్వం దొడ్డిదారిన మార్గాన్ని సుగమం చేస్తూ నిబంధనలు రూపొందించింది. అసైన్‌మెంట్ భూములు అనుభవిస్తున్న వ్యక్తికి ఎలాంటి కార్డు లేకపోయినప్పటికీ, భూమిలేని నిరుపేద కాకపోయినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే రెండున్నర రెట్లు భూ యజ మాని చెల్లిస్తే సరిపోతుందని ఆయా జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ముసుగులో బడా బాబులకు పాలకపక్షం పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చనున్నట్లు స్పష్టమవు తోంది. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు దారిద్ర్యపు రేఖకు దిగువున ఉన్న వారైతే మార్కెట్ రేటు చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే వారు బిపిఎల్ పరిధిలో ఉండాల్సి ఉంటుందని, అలా కాకుండా అర్హత లేని వారైతే వారి పట్టా రద్దు చేసి, భూమి తీసుకుంటామని, అలా గాక మార్కెట్ రేటుకు రెండున్నర రెట్లు చెల్లిస్తే వారికి కూడా యాజమాన్యపు హక్కులు కల్పిస్తామంటోంది. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 1,62,283 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా భూ హక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గుర్తించారు. 13,589 ఎకరాలు మాత్రమే అసలైన లబ్ధిదారుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన భూమి ఏమైందనేది తేలడం లేదు. భూమి లేని పేదలు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అసైన్‌మెంట్ కమిటీల ద్వారా భూ పంపిణీ జరిగింది. భూముల పంపిణీ జరిగి 20 సంవత్సరాలు దాటిన నిజమైన లబ్ధిదారులకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించడం ద్వారా పేదలకు ఆయా భూములపై (ఫ్రీ హోల్డ్ రైట్స్ ఆర్ అసైన్‌మెంట్ ల్యాండ్స్) దక్కనున్నాయి. ఆయా భూములను వారి అవసరాలకు ఎప్పుడైనా అమ్ముకునే హక్కు (బదలాయింపు) చేసుకునే అవకాశం కలుగుతుంది.

లబ్ధిదారుని గుర్తించే ప్రక్రియ ఇలా..

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు కింది మార్గదర్శకాలను సూచించింది. భూ యజమాని అసలైన లబ్ధిదారుడా? లేక వారసులా? తహశీల్దారు కార్యాలయంలోని డి పట్టా ఫైలు, 10(1) అడంగల్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. మాన్యువల్ పట్టాదారు పాస్ పుస్తకం, 1బి రిజిస్టర్, అడంగల్, వెబ్‌ల్యాండ్‌లో అసలైన లబ్ధిదారుని వివరాలు ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించాలి. వారసుల విషయానికి వస్తే ఇసిలో లేకపోయినా, స్థానికంగా ఆ భూమి గురించి విఆర్‌ఒ పంచనామా నిర్వహించాలి. భూ యజమాని లేక వారసుల ఫొటోలను భూమి వద్ద తీయాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఇ-క్రాప్ బుకింగ్, రైతు భరోసా అందుతుందా లేదా పరిశీలించాలి. భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో 9(2) 10(2) నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. అనంతరం అసలైన భూ యజమానికి సంబంధించిన డాక్యుమెంట్లతో సహా ఫైలును తుది నిర్ణయం తీసుకునేందుకు జిల్లా స్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుంది. అప్రూవల్ అయిన అనంతరం భూ యజమానికి భూ యాజమాన్యపు హక్కులు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. అసైన్‌మెంట్ ల్యాండ్ వ్యవసా యేతర భూమిగా మార్చుకుని ఉంటే అందులో మొత్తంగా మార్చుకుంటే నాన్ అగ్రికల్చ రల్ ల్యాండ్ అసెన్‌మెంట్ కింద ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదు కట్టించుకోవాల్సి ఉంటుంది. నిబంధనలకు లోబడి ఎన్‌ఒసి కట్టుకోవాలి. పంచాయతీలకు సెస్ కట్టిన అనంతరం నాన్ అగ్రికల్చరల్ కింద సర్టిఫికెట్ ఇస్తారు. కొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చుకుని ఉంటే ఆ భూమి యజమాని దారిద్ర్యపు రేఖకు దిగువన ఉన్న వారైతే భూమిని లబ్ధిదారునిపేరు మీదనే ఉంచాలని సూచించారు.

తక్షణమే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

క్రమబద్ధీకరణ పేరుతో పేదలకు పట్టెడు అన్నం పెట్టే భూములను పెద్దలకు, భూస్వాములకు కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తోంది. ఇది చాలా దుర్మార్గం. ఎక్కడైనా ఇలా అసైన్డ్ భూములకు భూ హక్కు పత్రాలను ఇవ్వాలని చూస్తే ప్రత్యక్షంగా ఆందోళన చేపడతాం. ప్రభుత్వం తక్షణం ఈ దుర్మార్గమైన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి.

- కెవి.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

చిన్నారులలో శారీరక మానసిక వికాసమే ఆర్‌బిఎస్‌కె లక్ష్యం

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ హేమలత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

'చిన్నారులలో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, డెఫిషియన్సీ, డెవలప్‌మెంట్ డిలే అనే అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమాన్ని (ఆర్‌బిఎస్‌కె) ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా కోఆర్డినేటర్ అధికారి గా హేమలతను నియమించింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో 0 నుంచి 18 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న చిన్నారులలో 4డి అంశాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా అసంక్రమిత వ్యాధులు ఉన్న చిన్నారులను గుర్తించడం, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వైద్య చికిత్సలు అందిస్తాం' అని ఫోర్ డి అంశాలపై ఆర్‌బిఎస్‌కె అధికారి హేమల తెలిపారు. ఆమెతో ప్రజాశక్తి ముఖాముఖి....

ఆర్‌బిఎస్‌కె ప్రధాన లక్ష్యం ఏమిటి?

హేమలత: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్లను నియమించి చిన్నారులలో ఉన్న పుట్టుక లోపాలు, శారీరక మానసిక అభివృద్ధి లేకపోవడం సరైన పోషక ఆహారం లభించని చిన్నారుల్లో వికాసం కుంటు పడటం జరుగు తుంది. 0 నుంచి 18 ఏళ్ల వయసు మధ్య ఉన్న అలాంటి చిన్నారులను గుర్తించడం వారిని కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న డైస్ కేంద్రానికి తరలించి ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తున్నాం.

జిల్లా వ్యాప్తంగా ఎన్ని డైస్ కేంద్రాలు ఉన్నాయి. చిన్నారులను గుర్తించేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

హేమలత: జిల్లా వ్యాప్తంగా ఫోర్ డి ఉన్న చిన్నారులను గుర్తించేందుకు ఒక షెడ్యూల్ రూపొందించి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తున్నాం. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు నుంచి ఫోర్ డి ఉన్న చిన్నారులను అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది గుర్తించి డైస్ కేంద్రాలకు రెఫర్ చేస్తారు. జిల్లాలో ఒకటి ఆదోనిలో రెండు కర్నూలు జిజిహెచ్ లో డైస్ కేంద్రాలు ఉన్నాయి. అక్కడకు రిఫర్ చేసిన చిన్నారులు వచ్చి సత్వర చికిత్స పొందుతూ సాధారణ చిన్నారులుగా అభివృద్ధి చెందుతున్నారు.

జిల్లాలో ఫోర్ డి కలిగిన చిన్నారులు, వారికి అందుతున్న వైద్య చికిత్సల ఎలా చేస్తున్నారు?

హేమలత: పుట్టుకతో లోపాలు ఉన్న చిన్నారులుగా గ్రహణ మొర్రి గురించి చెప్పవచ్చు. గ్రహణమొర్రి అనేది పుట్టుకతోనే వస్తుంది. ఇలాంటి చిన్నారులను గుర్తించి ఆపరేషన్లు చేయిస్తాం. వారు పెరిగి పెద్ద అయ్యాక పుట్టుకతో వచ్చిన లోపం కనిపించదు. ఈ లోపంపై జిల్లా వ్యాప్తంగా గుర్తించి న చిన్నారులను హైదరాబాదుకు చెందిన క్యూర్ ఇండియా సంస్థకు రెఫర్ చేస్తున్నాం. క్యూర్ ఇండియా సంస్థ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రహణ మొర్రి ఉన్న చిన్నారులకు ఆపరేషన్లు చేయించి వారి అభివృద్ధికి కషి చేస్తున్నాం. అలాంటి వాటిలోనే మరొకటి దొడ్డకాలు ఆర్తో డిఫెక్ట్ ఉన్న చిన్నారులను తలసేమియా వ్యాధి గ్రస్త చిన్నారులను గుర్తిస్తున్నాం. వారికి కూడా స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య చికిత్సలు అందిస్తున్నాం.

డైస్ అనగా ఏమి? వైద్య చికిత్సలు ఎవరు అందిస్తారు?

హేమలత: డిఐసి జిల్లా సత్వర చికిత్స కేంద్రం జిజిహెచ్ లోని 43 ఓపిలో ఉంటుంది. ఈ కేంద్రంలో 14 మంది వైద్య సిబ్బంది ఉన్నారు. కర్నూలు జిజిహెచ్‌లో జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి నూతన భవన నిర్మాణం జరుగుతుంది. ఈ భవనం అందుబాటులోకి వస్తే చిన్నారులకు మరిన్ని మెరుగైన ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సృజన, డిఆర్‌ఒ మధుసూదన్‌రావు

రాజ్యాంగ స్ఫూర్తితో సేవలందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాజ్యాంగ స్ఫూర్తితో అధికారులు బాధ్యతతో ప్రజలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డిఆర్‌ఒ మధుసూదన రావు , జిల్లా అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ రాజ్యాంగం పీఠికను అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులని , ప్రజా సేవకులు ఏ విధంగా ఉండాలో కొన్ని ఆదర్శాలు ఉంటాయన్నారు. అంబేద్కర్ కలలు కన్నా రాజ్యం నిర్మాణంలో అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కుల రక్షణ కవచం మన రాజ్యాంగం : కమిషనర్

కర్నూలు కార్పొరేషన్ : ప్రజల హక్కులకు రక్షణ కవచం మన రాజ్యాంగమని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ్ అన్నారు. 26 నవంబర్ 1949లో రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని స్వీకరించిన సందర్భ ంగా ఆదివారం నగర కమిషనర్ ఎ. భార్గవ్ తేజ, రాజ్యాంగ రచనలో కీలక భూమిక పోషించిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ , ఇతర దార్శనికులకు నివాళులు అర్పించి, నగర పాలక ఉద్యోగుల తో రాజ్యాంగ పీఠిక చదివి ప్రమాణం చేయిం చారు. తర్వాత ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజల హక్కుల రక్షణ కవచ మని, దేశ స్థిరత్వానికి మూలమని... అందరూ మన రాజ్యాంగ విలువ లను, స్ఫూర్తిని అర్థం చేసుకుని జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్ , నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ్

దేశ దిక్సూచి అంబేద్కర్ : ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

కర్నూలు క్రైమ్ : దేశానికి దిక్సూచిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నిలిచారని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్ అన్నారు. 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కర్నూలు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగం అని దానిని రాయడం కోసం అంబేద్కర్ చాలా కృషి చేశారన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు పోరాడారని వారిని స్మరిస్తూ వారికి కూడా నివాళులర్పిస్తున్నానన్నారు. ప్రతి ఒక్క కులం మతం వారిని సమానంగా చూసే హక్కుని కల్పించింది భారత రాజ్యాంగం అన్నారు. మహనీయుల చూపించిన దారిలో నడవాలని తెలిపారు. అనంతరం వైఎస్‌ఆర్ నాయకులు సిహెచ్ మద్దయ్య, సేవాదళ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పార్టీ మండల క్లస్టర్ 2 అధ్యక్షులు కేదార్‌నాథ్, మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమెరికా రాజ్యాంగం కన్నా చాలా గొప్ప రాజ్యాంగం అన్నారు. అమెరికా రాజ్యాంగంలో 7 ఆర్టికల్లు పొందుపరిస్తే మన భారత రాజ్యాంగంలో మాత్రం 395 ఆర్టికల్స్ 12 షెడ్యూళ్లతో రూపొందించారని కొనియాడారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య, రైల్వే ప్రసాద్, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ప్రభుదాస్, చాట్లానవీన్, మహేష్, కోఆప్షన్ మెంబర్ శ్రీరాములు, వైసిపి ట్రేడ్ యూనియన్ సిటీ ప్రెసిడెంట్ పర్ల సూరీడు, ఫయాజ్, కిరణ్, లక్ష్మన్న, సాతర్ల రాజేష్, ఏసన్న, అరుణ్, ఆంజనేయులు, శ్రీను, మధు, వసంత్ కుమార్, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

క్రమశిక్షణకు క్రీడలను మించిన సాధనం లేదు

సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రస్తుతం ఉన్న ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడలకు మించిన సాధనం లేదని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూలు పెద్ద మార్కెట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కులో ఏర్పాటు చేసిన థైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. బెల్ట్ గ్రేడింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయన బెల్టులను ప్రదానం చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కరాటేలాంటి మార్షల్ ఆర్ట్స్‌లో సాధన చేయడం వల్ల ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ అంకిత భావం పెంపొందుతాయని వివరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బాలికలను మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందేలా ప్రోత్సహించాలని వివరించారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి పిల్లలను స్మార్ట్ ఫోన్లకు దూరంగా క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని చెప్పారు. తైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, ఆవుల రోహిత్, భార్గవ్, శ్రీలలిత, అఖిల్, సాయి, మల్లేష్ ,విశ్వాస రావు, శివమణి, చంద్రహాస్, హరికృష్ణ, దుర్గా, ఆనంద్, వినూష, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వెంకటేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-తుగ్గలి



తుగ్గలి మండలం బొల్లావానివల్లెకు చెందిన వెంకటేశ్వం రెడ్డిని న్యూనవ్యాంధ్ర టైలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి టైలర్ల అసోసియేషన్ సమావేశం జరిగినట్లు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. న్యూ నవ్యాంధ్ర టైలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వెంకటేశ్వర్ రెడ్డిని ఎన్నుకున్నారు. వెంకటేశ్వర్ రెడ్డిని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన టైలర్లు ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే టైలర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఇప్పటికే టైలర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి తెలియజేసినట్లు తెలిపారు. పత్తికొండలో టైలర్ల అసోసియేషన్ భవనం నిర్మాణం కోసం తాను రూ .15 లక్షల విలువ చేసే స్థలాన్ని విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

సామూహిక చైతన్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజలందరి సామూహిక చైతన్యం ద్వారానే రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని జెవివి వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బ్రహ్మ రెడ్డి ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడారు. ' భారత రాజ్యాంగం ' ఉన్నత మైనదని, నేడు ప్రమాదంలో వుందని, అధికారంలోకి వచ్చిన అన్ని పార్టీలు, రాజ్యాంగ విలువలను, ప్రకరణాలను యదేచ్చగా ఉల్లంఘిస్తూ ఉన్నాయన్నారు. రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, సమన్యాయం, సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం మొదలైన వాటికి విలువ లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజలందరి సామూహిక చైతన్యం ద్వారా నే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ప్రజాభ్యుదయ సంస్థ నాయకులు భార్గవ మాట్లాడుతూ ' కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి, భిన్నంగా ఉంటున్నాయని, ఈ దేశ సంపదలను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధంగా వున్నాయని, పౌర సమాజం తీవ్రంగా స్పందించ వలసిన సమయం ఇదేనని, ఇది ఒక పరీక్షా సమయమన్నారు. అనంతరం సభ్యులు రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి : సుభాష్‌చంద్రబోస్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనమందరం కాపాడుకోవాలని జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. మద్దూరు సుబాష్ చంద్రబోష్ రాజ్యాంగ దినోత్షవం సందర్భంగా కొండారెడ్డి బురుజు దగ్గర డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సుబాష్ చంద్రబోస్ మాట్లాడుతూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడి రాజ్యాంగం చూపిన బాటలో నడుచుకుంటూ అభివృద్ధి లోకి వస్తు దేశ గౌరవం, హౌన్యత్యాన్ని పెంచుతూ దేశ అభివృద్ధికి అంకిత బావంతో మెలగాలని తెలిపారు.

సి బెళగల్ : సి బెళగల్ లోని లైబ్రరీలో లైబ్రేరియన్ వెంకటరమణ ఆదివారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు, పాఠకుల సమక్షంలో బిజెపి మండల నాయకులు దేవన్న, భగత్ సింగ్ సంఘం అధ్యక్షులు ఇస్మాయిల్, శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు పోలాసి వెంకటేష్, జనసేన మండల ఉపాధ్యక్షులు అహ్మద్‌లు అంబేద్కర్‌ను కొనియాడారు.

కోడుమూరు : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ కోడుమూరు నియోజకవర్గం ఇంచార్జి సుమాలి ఆంధ్రయ్య పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.

మద్దికేర : మద్దికేర మండల కేంద్రంలో ఆపద్బాంధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుండి బజారు వరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ అవగాహన భారీ ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ పీఠిక , మానవహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఆపద్బాంధవ సేవాసమితి అధ్యక్షుడు చౌక్కా సునీల్ కుమార్, కార్యదర్శి కడవల రవి, సహాయ కార్యదర్శిలు శ్రీకాంత్ రాజశేఖర్ పాల్గొన్నారు.

తుగ్గలి: తుగ్గలి తహశీల్దార్ కార్యాలయంలో, మండల పరిధిలోని జొన్నగిరి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో భారత రాజ్యాంగ దినోత్సవం, భారత న్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జొన్నగిరి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో భారత న్యాయ దినోత్సవ వేడుక సందర్భంగా అఖిల భారత న్యాయవాదుల కమిటీ పత్తికొండ న్యాయవాదులు కాశి, సూరజ్, నబి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుగ్గలి తాహశీల్దార్, రెవిన్యూ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైతు సంఘం జాతీయ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో వచ్చేనెల 15, 16, 17 తేదీలలో రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.నిర్మల, డి.గౌస్ దేశాయ్ కోరారు. కర్నూలు నగరంలోని ఒకటవ జోన్ సర్వసభ్య సమావేశం ఎస్‌డి ఖాజా పాషా అధ్యక్షతన నిర్వహించారు. నిర్మల, గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చిన బిజెపి ప్రభుత్వంపై గతంలో సంవత్సరంపాటు అనేక రైతు సంఘాలు కలిసి ఉద్యమించాయని గుర్తు చేశారు. అటువంటి ఉద్యమం నడిపిన రైతు సంఘం నాయకులు మన కర్నూలు నగరానికి రాబోతున్నారని, వారిని గౌరవంగా సగౌరవంగా ఆహ్వానించి సమావేశాలను విజయవంతం చేయడం కోసం మనమందరం కలిసికట్టుగా బాధ్యతతో పనిచేసి రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. రాబోయే కాలంలో రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కారానికి, ప్రాజెక్టుల నిర్మాణం కోసం, గిట్టుబాటు ధరల కోసం, ఎరువులను సబ్సిడీ రూపంలో ఇవ్వాలని, నాసిరకపు విత్తనాలను అరికట్టి ,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే డిమాండ్లతో జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయన్నారు. కాబట్టి డిసెంబర్ 15న జరుగు బహిరంగ సభను , అంతకుముందు నిర్వహించే ప్రదర్శనను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కార్యకర్తలను కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెవి.నారాయణ ,వివిధ వార్డులలో ఉండే, ముఖ్యమైన కార్యకర్తలు, ప్రజా సంఘాల కార్యకర్తలు ,యూనియన్ సభ్యులు కార్యకర్తలు, కె.రాజగోపాల్, డి.పార్వతయ్య, ఎస్‌ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌస్ దేశాయి

పోస్టల్‌ను ఆవిష్కరిస్తున్న ఔట్‌సోర్సింగు ఉద్యోగ సంఘాల నాయకులు

డిసెంబర్ 10న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డిసెంబర్ 10న విజయవాడలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని పొదుపు భవన్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అల్లం సురేష్‌బాబు గిరి కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ఎపి జెఎసి అమరావతికి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి అసోసియేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నామన్నారు. డిసెంబర్ 10న జరిగే రాష్ట్ర మహాసభల్లో పెద్ద ఎత్తున జిల్లా నుండి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి జనరల్ సెక్రెటరీ కెవై.కృష్ణ, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా శాఖ అధ్యక్షులు డి.దాసన్న, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె. మస్తాన్ పెద్ద ఎత్తున వివిధ శాఖల ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

డిసెంబర్8న సమ్మెలో అందరూ పాల్గొనాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

డిసెంబర్ 8న నిర్వహించే అంగన్‌వాడీల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపి. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు రేణుకమ్మ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు పి. నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, సిఐటియు అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, కార్యదర్శి ఎండి.అంజిబాబు కోరారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు అనేక రకాల వాగ్దానాలు చేశారని, అందులో తెలంగాణ రాష్ట్రంలో కంటే రూ. రూ.వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తామన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తానని అనేక వాగ్దానాలు చేశారన్నారు. అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అయినా ఎన్నిసార్లు రకరకాల పోరాటాలు చేసినప్పటికీ,ఆ పోరాటాలను ఏదో రకంగా అణిచి వేయాలని అరెస్టులు చేయడం, బెదిరించడం నిరంకుశ చర్యలు చేపట్టారన్నారు. యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి, విజయభారతి, జ్యోతి, పద్మ, కాంతమ్మ, ఎబిషారాణి, బాలదర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఓ విద్యార్థి మేలుకో జగనన్న గద్దె దించి భవిష్యత్తు కాపాడుకో' పోస్టర్ ఆవిష్కరిస్తున్న తిక్కారెడ్డి, శివమూర్తి, రామాంజనేయులు తదితరులు

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు : తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని, విద్యార్థులు మేలుకొని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు బిటి రామచంద్ర నాయుడు అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని తిక్కారెడ్డి ఇంటి వద్ద టిడిపి కార్యాలయంలో 'ఓ విద్యార్థి మేలుకో జగన్మోహన్ రెడ్డి గద్దె దించి భవిష్యత్తు కాపాడుకో' పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అని మండి పడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చాక కేజీ నుండి పీజీ దాకా ఉండే విద్యార్థుల సంఖ్య క్రమ క్రమేణా తగ్గుతూ వస్తుంది అని ఆవేధన చెందారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యా వ్యవస్థలో అవినీతి చేస్తున్న దౌర్భాగ్య స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని దుయ్యబట్టారు. కావున ఓ విద్యార్థి మేలుకో కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి చేరువ అవ్వాలన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి - ఆదోని

క్యాన్సర్ బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే బీజేపీ అన్యభాష రాష్ట్ర కన్వీనర్ ఎన్ ప్రకాష్ జైన్ చేయూతనిచ్చాడు. ఆదోని పట్టణంలోని కోట వీరభద్ర స్వామి గుడి వద్ద నివాసముండే నిఖిత కొంత కాలంగా గొంతు క్యాన్స ర్‌తో బాధపడుతోంది. ఆపరేషన్ నిమిత్తం బాధితురాలు తమ్ముడు సూర్య ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీజేపీ అన్యభాష రాష్ట్ర కన్వీనర్ ఎన్ ప్రకాష్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఖర్చులకు రూ.5 వేలు సహాయం అందించారు. నిఖితను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి బాధితురాలకు సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి యువరాజ్, జిల్లా కార్యదర్శి వడ్డేమాన్ పరమేష్ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను వైసిపి నెరవేర్చింది

- వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్

ప్రజాశక్తి - మంత్రాలయం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్

అంబేద్కర్ ఆశయాలను వైసిపి ప్రభుత్వం ఆచరణలో పెట్టి నెరవేర్చిం దని ఆ పార్టీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డిలు అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా రాజకీయాల్లో కీలక పదవులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణ స్వామి, నాయకులు రాజు, అబ్రహం, దేవదాసు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి: అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతోందని ఎంపీపీ ఉమాదేవి, సర్పంచ్ రాధమ్మ,జడ్పిటిసి దొరబాబు, జిల్లా కేడిసిసి డైరెక్టర్ రాఘవేంద్రలు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం,సచివాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నరేంద్ర కుమార్,వైసీపీ మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, పంచాయతీ సెక్రెటరీ జంప్ల నాయక్,బిల్ కలెక్టర్ రామకృష్ణ,వైసీపీ కో-కన్వీనర్ పురుషోత్తం రెడ్డి,నాయకులు తిమ్మప్ప,ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ బద్రి,రాజన్న,వార్డు సభ్యులు కృష్ణమూర్తి,అలీ భాష,ఉరుకుందప్ప,రంగన్న, పాల్గొన్నారు.

ప్రాణాలు పోతేనే స్పందిస్తారా..?

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. నిత్యం కార్లు, ఆటోలు, బైకులు వాహనాలు రాకపోకలు వందలాది మంది జనం వస్తు పోతూ ఉంటారు. అలాంటి ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఫుట్పాత్ శిథిలావస్థకు చేరి రంధ్రం పడిన కనీసం మరమ్మతులు చేయని స్థితిలో అధికారులు ఉన్నారని పలువురు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటూ అధికారుల తీరుపై పురవాసుల అసహనం వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాస భవన్ నుండి తిమ్మారెడ్డి బస్టాండ్ వరకు పాత ఓవర్ బ్రిడ్జి ఉంది. ఈ రోడ్డు మీదుగా ఆలూరు బళ్లారి గుంతకల్లు ప్రాంతాలకు వాహనాల రాకపోకలు ఉండేవి బ్రిడ్జి నిర్మించి 40 సంవత్సరాలు పూర్తి కావడంతో ప్రస్తుతం బ్రిడ్జి రూపు రేఖల మారి ప్రమాద అంచుల్లో ఉంది. ముందు జాగ్రత్త చర్యగా ఆ బ్రిడ్జి మీదుగా లారీలు అధిక లోడుతో వచ్చే భారీ వాహన రాకపోకలు నిషేధం చర్యకు బారికేడు నిర్మించి అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఓలు పడి శిథిలావస్థలో ఫుట్ పాత్

సిరుగుప్ప, రాయచూరు, కోసిగి, కౌతాళం, ఉరుకుంద ప్రాంతా లకు చెందిన వారు రేణుకమ్మ హోటల్ వద్ద బస్సులు దిగి ఈ బ్రిడ్జి పైనుండని పట్టణంలోకి రావలసి ఉంది. నిత్యం జనం నడిచే ప్రాంతంలోనే పోస్ట్ ఆఫీస్ సైడు ఫుట్పాత్ హోల్ పడి ప్రమాద అంచున ఉంది. ఎవరైనా అదుపుతప్పి అందులో కాలు జారితే క్రిందపడి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని పాదాచారులు వాపోతున్నారు. రాత్రి వేళలో ముసలి వారు అందులో పడే అవకాశం లేకపోలేదని పలువురు అంటున్నారు. బహిరంగంగా రంధ్రం కనపడుతున్నప్పటికీ కనీసం అధికారులు పూడ్చే చర్యలు చేపట్టకపోవడం ఏమిటి అని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేస్తాం : కోట్ల

మేనిఫెస్టోను వివరిస్తున్న కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - హాలహర్వి

రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని టీ. సాగిబండ, బేవినహాల్ ,శ్రీధర్ హాల్ గ్రామాలలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టోను, అనుసరించే విధానా లను తెలిపే కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతికి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం ద్వారా చదువుకునే పిల్లలు ఉన్న ప్రతి విద్యార్థికి నెలకు రూ.1500 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాఘ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద రూ.3 వేలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేందుకు పూర్ టు రిచ్ అనే ఎన్నో కార్యక్రమాలు టీడీపీ తీసుకు వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, పాల్ రెడ్డి, రఘు ప్రసాద్ రెడ్డి,కుమార్,వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఆదోని : ప్రభుత్వ కార్యాలయాలను విశాఖపట్నానికి తరలించడం హైకోర్టు తీర్పులను ధిక్కరించడమే అని, ఆదోని టీడీపీ మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదోని శివారు బైపాస్‌లోని మండగిరి ప్రాంతంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టోలోని పేర్కొన్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కు రెండోసారి తీహార్ జైలు తప్పదన్నారు. హైకోర్టు తీర్పులనీ ధిక్కరిస్తూ ఏం ఉద్ధరిద్దామని ప్రభుత్వ కార్యాలయాలను విశాఖపట్నానికి మారుస్తున్నారో జగన్‌రెడ్డే ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు వడ్డేమాన్ గోపాల్ పాల్గొన్నారు.

మేనిఫెస్టో ను వివరిస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

పాత పథకాలపై తిక్కారెడ్డి కొత్త ప్రచారం

- వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

గతంలో ప్రభుత్వం నుండి మంజూరైన పాత పథకాలపై టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి కొత్త ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డిలు ఆరోపించారు. ఆదివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న 1,2,రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న బసలదొడ్డి ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014-19 ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను నేను తీసుకుని వచ్చునాని వీడియో రీల్స్ చేయడం సిగ్గుచేటన్నారు. రైతు బాంధవుడు హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిపై విజయం సాధించలేక వచ్చే ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో పాత పథకాలకు కొత్త వీడియోలు తయారు చేయించి అసత్య ప్రచారం చేసుకుంటున్నాడని ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో 6 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకుని రావడమే కాకుండా శరవేగంగా పనులు జరిగేలా పాలన చేస్తున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో తిక్కారెడ్డి గెలుపు కోసం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వై. బాలనాగిరెడ్డి వైపు ఉన్నారని తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రోగప్ప, బొజ్జప్ప, మేకల నారయణ, శీను, మలబద్ది నరసింహులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్

సురేష్ రెడ్డితో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

సురేష్ రెడ్డిని పరామర్శించిన తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అశోక్ రెడ్డి కుమారుడు సురేష్ రెడ్డిని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి పరామర్శించారు. శనివారం రాత్రి మాధవరం గ్రామ సమీపంలో కంటికి పురుగు కొట్టడంతో కారు అదుపు తప్పి ప్రమాదం జరిగిందని అపాయం నుంచి బయట పడిన విషయం తెలుసుకున్న తిక్కారెడ్డి ఆదివారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలోని అశోక్ రెడ్డి ఇంటికి చేరుకుని జరిగిన ప్రమాదం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనం నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదృష్టవశాత్తు కారుకు తప్ప మనిషికి ఏమి కాలేదని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి మీడియా ఇంచార్జీ విజయరామిరెడ్డి హండే హను మంతు వట్టేప్ప గారి నరసింహ శివ తదితరులు ఉన్నారు.

ఆదిత్య నర్సింగ్ హోమ్‌లో మెరుగైన వైద్య సేవలు

- డాక్టర్ ఆదిత్య కుమార్

ప్రజాశక్తి - ఆదోని

డివి జన్ కేంద్రమైన ఆదోనిలో మెరుగైన వైద్య సేవలకు మారుపేరుగా ఆదిత్య నర్సింగ్ హోమ్ పేరుగాంచిందని, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డులో వెలసిన ఈ ఆసుపత్రిలో దశాబ్ద కాలంగా గైనిక్, ఫిజీషియన్, షుగర్, బీపి, గుండెకు సంబంధించిన వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో లభిస్తు న్నాయని ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ ఆదిత్య కుమార్ తెలిపారు. ఆదివారం డాక్టర్ ఆదిత్య కుమార్ మాట్లాడుతూ సీనియర్ డాక్టర్ గైనిక్ జానకి సంతాన సాఫల్యం సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. ఎందరో సంతానం లేని దంపతులకు సంతాన సాఫల్యం ద్వారా పండింట బిడ్డకు జన్మనిచ్చే అవకాశం కలిపిస్తున్నారన్నారు. గైనిక్ డాక్టర్ తనుశ్రీ ఆధ్వర్యంలో కాన్పులు నిర్వహిస్తూ సిజేరియన్ చేస్తున్నారన్నారని, మరిన్ని వివరాలకు తమ ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. సీనియర్ డాక్టర్ పిజీషియన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈసీజీ, టిఎంటి, స్కానింగ్, బీపీ, షుగర్ ఇతర టెస్ట్ లు నిర్వహిస్తు అన్ని రకాల వైద్య సదుపాయం అందిస్తున్నారన్నారు. ఎందరో థైరాయిడ్, బీపీ ,షుగర్, కామెర్ల వ్యాధికి ప్రత్యేక చికిత్సలు అందించి ప్రాణాపాయం స్థితి నుండి కోలుకునేలా చేశారన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డకూ ప్రత్యేక చికిత్సలు

అప్పుడే పుట్టిన బిడ్డకు కూడా మరుగైన వైద్యం అందించేందుకు అన్ని సదుపాయాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయని పీడియాట్రిక్ స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య కుమార్ తెలిపారు. సీజనల్ వ్యాధులు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దగ్గు, జ్వరం వచ్చిన సమయంలో వేడి చేసిన నీటినే తాగాలని సూచించారు.

ముస్లీం మైనార్టీలను దగా చేసిన జగన్

- రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు
- టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమావేశంలో మాట్లాడుతున్న బిటి నాయుడు

ముస్లిం మైనార్టీలను ఓటుబ్యాంకుగా వాడుకొని అన్యాయం చేసిన జగన్‌కు రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి.నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి గత 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్ర సందర్భంగా రాష్ట్రంలోని ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసి వారి ఓట్లను పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత తీరని అన్యాయం చేశారని టిడిపి ముస్లీం నాయకులు ఆరోపించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో బిటి.నాయుడు అధ్యక్షతన కర్నూలు, నంద్యాల జిల్లాల ముస్లిం నాయకుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ , పొలిట్‌బ్యూరో సభ్యులు రాష్ట్రశాసనమండలి మాజీ చైర్మన్లు ఎన్ఎండి. ఫరూఖ్, ఎంఎ. శరీఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాఖ్ అహ్మద్, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్, రిటైర్డ్ ఎస్పి షేక్షావలి, హసన్‌బాష, అబ్దుల్ వాహిద్, అకెపోగు ప్రభాకర్, కర్నూలు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అష్రఫ్‌బాష, నంద్యాల కరీముల్లా హాజరయ్యారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను విపులంగా వివరించారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొని ద్రోహం చేసిన వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలన్నారు. సమావేశానికి హాజీ షేక్ మస్తాన్ బాష, ఎస్‌కె. బషీర్, అల్తాఫ్, ఇంతియాజ్, షేక్ ఫిరోజ్, ఎండి. ఇబ్రహీం, ఎస్. అబ్బాస్, జహంగీర్, మన్సూర్అలీఖాన్, కలీముల్లా, ముంతాజ్, మహ బూబ్, ఎస్ఎ. రజాక్, మన్సూర్ అలీఖాన్, సలీమ్, జఫర్ఆలీకాన్, షేక్ వహిదా హుసేన్, ఉసేన్‌బాష, ఆదాంబాష, హిదాయత్ అలీఖాన్, ఫకృద్దీన్, రఫీ, రసూల్, ఫరూక్ తోపాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనని ముస్లీం నాయకులు పాల్గొన్నారు.

తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలి

- రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కౌతాళం

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు కరువు కాటకాలకు గురవుతూ పెట్టుబడి పెట్టిన రైతులు, అప్పుల పాలై ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని అన్నారు. అందుకు శాశ్వత కరువు, వలసలు నివారణ కొరకు తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించి మండలంలో ఉన్నటువంటి పేద ప్రజలను, రైతులను రక్షించాలని ఆయన కోరారు. ఈనెల 29వ తేదీన ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు రైతు సంఘం సదస్సు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అందుకు మండలంలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు, రైతులు, రాజకీయ నాయకులు, ప్రజలు రాజకీయాలకతీతంగా అందరూ పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చి వరద కాలువ నిర్మించడానికి సహకారాలు అందించాలని వారు కోరారు.

'భక్త కనకదాసు జయంతిని విజయవంతం చేయాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

శ్రీ భక్త కనకదాసు 536వ జయంతిని విజయవంతం చేయాలని కురువ సంఘం నాయకులు కే.టి ఉరుకుందు, బాపురం వెంకట రాముడు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో కురువ కళ్యాణమండపం నందు శ్రీ భక్త కనకదాసు జయంతిని విజయవంతం చేయడానికి అందరూ కురువ సోదరులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పెసలదిన్నె వెంకప్ప, గోపాల్, బీరప్ప, ట్రెజరీ యాదగిరి, ఎమ్మిగనూరు పట్టణం 11వ వార్డ్ కు చెందిన కురవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కురవ సంఘం నాయకులు

సెబ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లను సస్పెండ్ చేయాలి : సిపిఐ

ఆస్పరి: హోళగుంద మండలం మార్లమడికి గ్రామ చెక్ పోస్ట్ దగ్గర ఎల్లార్తి గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారి నసిరుద్దీన్‌పై దాడి చేసి గాయపరిచిన సెబ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లను సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్లమడికి చెక్ పోస్ట్ దగ్గర డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తప్ప త్రాగి విచక్షణ కోల్పోయి వీధి రౌడీ వలె ప్రవర్తించాడని, వెయ్యి రూపాయలు లంచం ఇవ్వనందుకు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని, విచారణ జరిపి హెడ్ కానిస్టేబుల్‌పై శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,ఎఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, చంద్ర పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను సాధించుకుందాం

- ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఆదోని : బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

మతోన్మాద, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎం తాహేర్ వలి, పులి రాజు అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోతసవం సందర్భంగా ఆదోనిలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే తరుణం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ప్రకాష్, అజయ్, వీరేష్ ,గోవిందు,వెంకటేష్, పవన్, కిషోర్, సిద్ధ, శ్యామ్,జార్జ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోనిలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ సంజన్న, గ్రంథాలయ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం గోవిందరాజులు, అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల చేత రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశానికి భారత రాజ్యాంగం సర్వోన్నత చట్టమని రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉధ్యాపకులు చిట్టి ప్రసాద్, తెలుగు బాబు, బడే సాహెబ్ రంగన్న, శ్రీనివాసులు, సూరిబాబు ,శాంతి స్వరూప్ ,శివయ్య, రామాంజనేయులు, ఈరన్న, కాంతమ్మ, రాజేశ్వరి, శ్రీధర్, కీర్తి ,సాధిక్ భాష, పాల్గొన్నారు.

జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ..

ఆదోని పట్టణంలోని జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రెసిడెంట్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ మారేన్న, శంకర్, జనరల్ సెక్రెటరీ నాగరాజు,జాన్ సెక్రటరీ విజయ్ ఈసీ మెంబర్ నరసింహ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్లలో 74వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జర్నలిస్టులు, న్యాయవాదులు, కెవిపిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండు ఖాజా, కరుణాకర్, అడ్వకేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడం సంక్లిష్టతతో కూడుకున్నదని అలాంటి కార్యక్రమాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహెూన్నతంగా రూపొందించారని అన్నారు. రాజ్యాంగ ఫలాల వలన ఎంతోమంది అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు, యువత విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాన్ని పొందుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ హాజిమలాంగ్ బాబా, చిన్న నెలటూరు నాగన్న, జర్నలిస్టులు రంగస్వామి, కిరణ్ కుమార్, అక్బర్, వలి, గౌస్, ఈశ్వర్, కట్టుబడి ఖలీల్ అహ్మదు, హుస్సేన్, బాబు నాయుడు, మన్సూర్ జయన్న, శ్రీనివాసులు, మద్దిలేటి, రుద్ర దావూద్, వీర నాయుడు, సురేష్ పాల్గొన్నారు.

దేవనకొండ : మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటికను ప్రదర్శించారు. సర్పంచ్ ఈ నాటికను చూసి పాఠశాల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తలారి రాముడు, సచివాలయం బృందం, వాలెంటీర్స్, అదేవిదంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, రోశన్న, నబీ రసూల్, కృష్ణలు పాల్గొన్నారు.

హాలహర్వి : మండల కేంద్రమైన హాల హర్వి తాసిల్దార్ కార్యాలయం నందు రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. తాసిల్దార్ మల్లికార్జున స్వామి మాట్లా డుతూ రాజ్యాంగంలోని అన్ని అంశాలను తోటి ఉద్యోగస్తులతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జర్నలిస్టులు

దేవనకొండ : రాజ్యాంగ దినోత్సవంలో సర్పంచ్ అరుణ్ కుమార్

హాలహర్వి : ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిఆర్‌ఒ పుల్లయ్య, ఇతర అధికారులు

పెద్దలకు అసైన్డ్ భూములు

- క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వ యత్నం - మార్కెట్ విలువకు రెండున్నర రెట్లు చెల్లిస్తే భూ హక్కు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వం తమ అనుయాయులకు, పెత్తందార్లకు భూములు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. పేదల ముసుగులో గ్రామాల్లోని భూ స్వాములు, బడాబాబులు, పెత్తందార్లకు ఆయా భూములను కట్టబెట్టేందుకు ప్రభుత్వం దొడ్డిదారిన మార్గాన్ని సుగమం చేస్తూ నిబంధనలు రూపొందించింది. అసైన్‌మెంట్ భూములు అనుభవిస్తున్న వ్యక్తికి ఎలాంటి కార్డు లేకపోయినప్పటికీ, భూమిలేని నిరుపేద కాకపోయినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే రెండున్నర రెట్లు భూ యజమాని చెల్లిస్తే సరిపోతుందని ఆయా జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ముసుగులో బడాబాబులకు పాలకపక్షం పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చనున్నట్లు స్పష్టమవుతోంది. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు దారిద్ర్యపు రేఖకు దిగువున ఉన్న వారైతే మార్కెట్ రేటు చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే వారు బిపిఎల్ పరిధిలో ఉండాల్సి ఉంటుందని, అలా కాకుండా అర్హత లేని వారైతే వారి పట్టా రద్దు చేసి, భూమి తీసుకుంటామని, అలా గాక మార్కెట్ రేటుకు రెండున్నర రెట్లు చెల్లిస్తే వారికి కూడా యాజమాన్యపు హక్కులు కల్పిస్తామంటోంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1,25,099 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా భూ హక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గుర్తించారు. 31,970 ఎకరాలు మాత్రమే అసలైన లబ్ధిదారుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు.

మిగిలిన భూమి ఏమైందనేది తేలడం లేదు. భూమి లేని పేదలు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అసైన్‌మెంట్ కమిటీల ద్వారా భూ పంపిణీ జరిగింది. భూముల పంపిణీ జరిగి 20 సంవత్సరాలు దాటిన నిజమైన లబ్ధిదారులకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించడం ద్వారా పేదలకు ఆయా భూములపై (ఫ్రీ హోల్డ్ రైట్స్ ఆర్ అసైన్‌మెంట్ ల్యాండ్స్) దక్కనున్నాయి. ఆయా భూములను వారి అవసరాలకు ఎప్పుడైనా అమ్ముకునే హక్కు (బదలాయింపు) చేసుకునే అవకాశం కలుగుతుంది.

లబ్ధిదారుని గుర్తించే ప్రక్రియ ఇలా..

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు కింది మార్గదర్శ కాలను సూచించింది. భూ యజమాని అసలైన లబ్ధిదారుడా? లేక వారసులా? తహశీల్దారు కార్యాలయంలోని డి పట్టా ఫైలు, 10(1) అడంగల్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. మాన్యువల్ పట్టాదారు పాస్ పుస్తకం, 1బి రిజిస్టర్, అడంగల్, వెబ్‌ల్యాండ్‌లో అసలైన లబ్ధిదారుని వివరాలు ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించాలి. వారసుల విషయానికి వస్తే ఇసిలో లేకపోయినా, స్థానికంగా ఆ భూమి గురించి విఆర్‌ఒ పంచనామా నిర్వహిం చాలి. భూ యజమాని లేక వారసుల ఫొటోలను భూమి వద్ద తీయాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఇ-క్రాప్ బుకింగ్, రైతు భరోసా అందుతుందా లేదా పరిశీలించాలి. భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో 9(2) 10(2) నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. అనంతరం అసలైన భూ యజమానికి సంబంధించిన డాక్యుమెంట్లతో సహా ఫైలును తుది నిర్ణయం తీసుకునేందుకు జిల్లా స్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుంది. అప్రూవల్ అయిన అనంతరం భూ యజమానికి భూ యాజమాన్యపు హక్కులు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. అసైన్‌మెంట్ ల్యాండ్ వ్యవసాయేతర భూమిగా మార్చుకుని ఉంటే అందులో మొత్తంగా మార్చుకుంటే నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెన్‌మెంట్ కింద ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదు కట్టించుకోవాల్సి ఉంటుంది. నిబంధనలకు లోబడి ఎన్‌ఒసి కట్టుకోవాలి. పంచాయతీలకు సెస్ కట్టిన అనంతరం నాన్ అగ్రికల్చరల్ కింద సర్టిఫికెట్ ఇస్తారు. కొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చుకుని ఉంటే ఆ భూమి యజమాని దారిద్ర్యపు రేఖకు దిగువున ఉన్న వారైతే భూమిని లబ్ధిదారునిపేరు మీదనే ఉంచాలని సూచించారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య
- జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, ఇందుకు ప్రతి భారతీయుడు తనవంతు కృషి చేయాలని డిఆర్‌ఒ పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్‌ఒ, ఇతర జిల్లాధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 1949 నవంబర్ 26న జాతికి అంకితం చేసి రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా అంబేద్కర్ నిలిచారన్న విషయాన్ని అందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే రోజును జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రస్తావన చదివి వినిపిస్తూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిపిఒ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పశుసంవర్ధక అధికారి, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ల సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాలలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు జడ్పిటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో వెంకటరమణ, సూపరింటెండెంట్ నాగరాజు, సర్పంచి పెరుమళ్ళ శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, నాయకులు మండ్ల మురళి, కవి, రచయిత గుంపుల వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **చాగలమర్రి :** పట్టణంలోని ఎంపీపీ స్వగృహంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబులాల్‌లు నివాళులు అర్పించారు. వైస్ ఎంపిపి రఫి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచి గోవిందయ్య, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, వార్డు సభ్యులు బ్రాందిన్, షరీప్, వైసిపి నాయకులు గేట్లమాబు, రంగయ్య, ఖాదర్‌బాష, నాగేంద్ర, షబ్బీర్, బద్రి పుల్లయ్య, రంగస్వామి రెడ్డి పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సుండిపెంటలోని ఆటోనగర్‌లో ఐఎఫ్టియు నాయకుడు ఏ. బెనహర్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు వై.ఆశీర్వాదం నివాళ్లులర్పించారు. ఐఎఫ్టియు, ఆటో మొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి సామాజిక సంఘాల ప్రతినిధులు, వైసిపి ప్రజా ప్రతినిధులు నివాళులర్పించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ హాజీ **మిగతా 6వ పేజీలో...**

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30వ తేదీన అవుకు టన్నెల్‌ను ప్రారంభించుటకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం అవుకు టన్నెల్ వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాలేరు నగరి వరద కాలువ నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న రెండు సమాంతర సొరంగ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, వీటిని ఈ నెల 30న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ దిగేందుకు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేసి హెలిప్యాడ్‌ను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఒక్కొక్క టన్నెల ద్వారా 20 వేల క్యూసెక్కుల నీటిని తరలించేందుకు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, టన్నెల్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీహరి, జల వనరుల శాఖ అధికారులు, అవుకు ఇన్చార్జి తహశీల్దారు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై మంత్రికి వివరిస్తున్న అధికారులు

నేడు స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం మినహా మిగతా అన్ని మండల, నియోజక వర్గ, డివిజన్ స్థాయిలో యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోలీసు స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు : ఎస్పి

కొన్ని అనివార్య కారణాల వల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో నేడు జరుగు పోలీసు స్పందన కార్యక్రమాన్నితాత్కలికంగా రద్దుచేసినట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లాలోని మిగతా అన్నీ పోలీసు స్టేషన్‌ల ఈ కార్యాక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

రాత్రి వేళ వ్యవసాయ మోటార్లకు మీటర్లు

- దొంగల్లా వచ్చి బిగించడం దారుణం
- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

ప్రజాశక్తి - గడివేముల

వ్యవసాయ మోటార్లకు రాత్రికి రాత్రే దొంగల్లా వచ్చి మీటర్లు బిగించడం దారుణమనిఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ పేర్కొన్నారు. గడివేముల మండల కేంద్రంలోని పొలాల్లో రాత్రి పూట వ్యవసాయ మోటార్లకు బిగించిన మీటర్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడివేముల మండల కేంద్రంలోని పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ మోటార్లకు గత వారం రోజుల నుండి రైతులకు తెలియకుండా, రైతుల అభిప్రాయ సేకరణ లేకుండా రాత్రికి రాత్రే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం దారుణమన్నారు. బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో రాబోవు రోజుల్లో రైతులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి పిరికి పందె చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం తగదన్నారు. వర్షాలు లేక, ప్రాజెక్టులలో నీళ్ల లేక రైతులు ఇబ్బంది పడుతున్న సమయంలో నక్క మీద తాటికాయ పడ్డ చందంగా మీటర్లు బిగించి రైతుల నడ్డి విరుస్తున్నారని, ప్రభుత్వం వెంటనే విరమించుకొని మీటర్లు తొలగించా లన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో తహశీల్దార్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. త్వరలో విజయవాడలో రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రతి రైతూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద స్వామి, గోకారి, మహిళా రైతులు కూలీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నూతన సచివాలయం ప్రారంభం

- అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు భూమి పూజ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : నంద్యాల మండలం పాండు రంగాపురం గ్రామంలో రూ. 35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ. 53 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతంలో రూ. 88 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, పైప్ లైన్ 'నిర్మాణానికి భూమి పూజ చేశారు. పాండురంగాపురం- కానాల మధ్య రూ. 1 కోటి 30 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. నంద్యాల, మిట్నాల, గుంతనాల, లింగాల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను రూ. 2 కోట్ల నిధులతో చేపట్టనున్నటు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపిటిసి లక్ష్మి, గ్రామ సర్పంచి డోలావతి, వైసిపి నాయకులు ఉమా మహేశ్వర రెడ్డి, అప్పిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, ఈఓఆర్డీ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిల వద్ద దెబ్బతిన్న రహదారి

- రంధ్రాలు పడడంతో ఇబ్బందుల్లో వాహనదారులు

ప్రజాశక్తి - సంజామల : సంజామల నుంచి ఎగ్గోని గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు కొత్తపేట వద్ద బ్రిడ్జికి రంధ్రాలు పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి వద్ద రంధ్రాలు పడి మూడు నెలలు దాటినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఆర్ అండ్ బి అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని సంజామల, కొత్తపేట, ఎగ్గోని గ్రామాల ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. వాహనదారులు చాలాసార్లు కిందపడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. రాత్రివేళ వాహనదారులు భయభ్రాంతులకు గుర్తై అదుపు కింద పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రంధ్రాలు పడ్డ బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని వాహన దారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొత్తపేట బ్రిడ్జి వద్ద రంధ్రాలు పడిన దృశ్యం

మారుమూల గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాలు

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

డోన్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్యాపిలి మండలం గుడిపాడులో రూ. 6.7 కోట్లతో నిర్మించిన రహదారిని మంత్రి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి 10 కిలోమీటర్లు గుడిపాడు నుంచి ప్యాపిలి వరకు నూతన రహదారిపై మంత్రి పాదయాత్ర చేశారు. గోరుకల్లు నుంచి తాగునీరందించడం కోసం యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నట్లు హెచ్ఆర్ పల్లి ప్రజలకు మంత్రి వివరించారు. అనంతరం ప్యాపిలిలో రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను స్థానిక మహిళా సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి వైద్య సిబ్బందితో మంత్రి మాట్లాడారు. అనంతరం ప్యాపిలిలో సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పనులను మంత్రి పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, టాయిలెట్ల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. పార్కులో చిన్నారుల కోసం ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతులపై కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం పక్కన నూతన సచివాలయంను ప్రారంభిం చారు. కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామారెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుడిపాడు సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, పోదొడ్డి కృష్ణమూర్తి, బోరెడ్డి రాము, నేరేడుచర్ల వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిన్న రామాంజి, సాగర్, నిజాం, అంజి, శీనువాసులు, బోరెడ్డి రఘు, రంగస్వామి, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో ఫజల్ రెహమాన్, ఈఓఆర్డి బాలకృష్ణ, ఏపీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి

పేకాట స్థావరంపై దాడి - ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి - మహానంది.

మహానంది మండలం గాజులపల్లె సమీపంలోని అంకిరెడ్డి చెరువు గట్టు వద్ద కొంత మంది పేకాట ఆడుతుండగా ఫ్యాక్షన్ జోన్ సిఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఆదివారం దాడి చేసి పట్టుకున్నారు. ఆరుగురిని అరెస్టు చేశారు. మరో పది మంది పరారీ అయ్యారు. అరెస్టు చేసిన వారి నుండి రూ. 8 లక్షల 32 వేల 100 నగదును, 2 మోటర్ సైకిల్స్, 5 మొబైల్స్, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే
- ఆర్‌బికె, హెల్త్ సెంటర్‌లు ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం ఒక్క సిఎం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న వారికి వైసిపి మండలాధ్యక్షులు అంబటి గురువిరెడ్డితోపాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.24.50 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వారు ప్రతి గడపకూ వెళ్లి సిఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను అందజేశారు. వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి చంద్రమోహన్ రెడ్డి, కె.నారాయణరెడ్డి, నీలం సంజీవ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షురాలు నాగవేణి, మాజీ ఎంపిటిసి జయ రామకృష్ణ యాదవ్, సర్పంచి లక్ష్మీనారాయణ యాదవ్, ఎంపీడీవో సాయికృష్ణ, తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, ఎస్ఐ రమేష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఓబులేసు, ప్రతాపరెడ్డి, వెంకటరమణ, యాపర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి కంబగిరి స్వామి, పేరం సత్యనారాయణరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పెద్దవెంతుర్ల వెంకటేశ్వర రెడ్డి, కామినేని తిమ్మారెడ్డి, జగన్, నందిపాడు సర్పంచి గురివిరెడ్డి, కొండయ్య, ఎం.ఈశ్వర్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** వైసీపీ ప్రభుత్వ పాలనలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి తెలిపారు. మండలంలోని ఆలమూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు వైసిపి మండల కన్వీనర్ పాణ్యం నాగేష్, నాయకులు పాణ్యం చంద్ర, సూలం ప్రభాకర్, చిన్న బాలయ్య, రామ్ రెడ్డి, సుబ్బారావు, రహీంతోపాటు పలువురు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పలు కాలనీలలో ఇంటి స్థలాలు, రేషన్ కార్డు వంటి తదితర సమస్యలు కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించి పరిష్కరించాలని కోరారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, మండల రెండవ ఉపాధ్యక్షురాలు మీరాబి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : ప్రారంభిస్తున్న ఎంపీ, జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యేలు

రుద్రవరం : ఆలమూరు గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పరిశీలిస్తున్న కమిషనర్

అభివృద్ధి పనులను పరిశీలించిన దేవదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలోని ప్రాచీన కట్టడాలు, పశ్చిమ, ఉత్తర మాడవీధులు, ఏనుగుల చెరువు కట్ట, పుష్కరిణి, గంటా మఠం, రుద్రాక్ష మఠం, విభూది మఠంలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రుధిర గుండాన్ని మరమ్మతులు చేయించి పునరుద్ధరించా లన్నారు. అనంతరం పశ్చిమ వీధిలో నిర్మాణంలో ఉన్న గ్యాలరీని పరిశీలించారు. ఏనుగుల చెరువు కట్ట ప్రాంతాన్ని పరిశీలించి ఆహ్లాదకరంగా రూపుదిద్దాలని, అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. మఠాల పరిసర ప్రాంతాలన్నీ ఆహ్లాదకరంగా, పచ్చదనంతో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అన్ని మఠాలను కలుపుతూ దర్శించుకునేలా రహదారిని నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు పాల్గొన్నారు.

సైకో పాలనకు చరమగీతం పాడాలి : బిసి

ప్రజాశక్తి - అవుకు : రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అవుకు మండలం సింగనపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు టిడిపి అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఆదరించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కీరా రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

మాట్లాడుతున్న ఇరిగెల రాంపుల్లారెడ్డి

రానున్న ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం తప్పదు : ఇరిగెల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో అధికార వైసిపి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆళ్లగడ్డలో రాజ్యాంగ వ్యవస్థను అధికార పార్టీ నేతలు తుంగలో తొక్కారన్నారు. అధికారులను సొంత మనుషులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద వైకాపా జెండాలను ఎగరవేస్తున్నారని, ప్రజలు ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కెసి కెనాల్, తెలుగుగంగ ఆయకట్టు రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. రైతుల నమ్మకాన్ని ఎమ్మెల్యే వమ్ము చేశారన్నారు. చాకరాజు వేముల గ్రామంలో నకిలీ పురుగుమందును కొట్టడంతో రూ. లక్షల విలువ చేసే మిరప పంట దెబ్బతిందని, అయినా ఈ సంఘటనపై తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. బెల్టు షాపులు గ్రామ గ్రామాన ఉన్నా తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకుడు ఇరిగెల నారాయణరెడ్డి, పెసరవాయి చాంద్ బాషా, మిద్దె రాం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో గుట్టలు గుట్టలుగా చెత్త

- పేరుకుపోతున్న పాత పుస్తకాలు, ఫైల్స్

- తొలగించని అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ కార్యాలయాలు అంటూ ప్రచారం చేస్తుంటే ఆచరణలో మాత్రం శుభ్రత, పరిశుభ్రత ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉండిపోతుంది. నంద్యాల జిల్లాలోని అనేక కార్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలోని పిఎఒ ఆఫీస్‌లో, తెలుగు గంగ ప్రాజెక్టు కార్యాలయంలోనూ గుట్టలు గుట్టలుగా ఫైల్స్, పాత పుస్తకాలు పేరుకపోయాయి. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంపైన ఉన్న కార్మిక శాఖలోని వరండాలో గుట్టలు గుట్టలుగా పేపర్లు దర్శనం ఇస్తున్నాయి. ఎంతో విలువైన పత్రాలు చెదలు పడుతున్నాయి. వివిధ పరిశ్రమాల్లో, వివిధ రంగాల్లో పని చేసే కార్మికులు, కార్మిక సంఘాలు గుర్తింపు కోసం, ఐడి కార్డుల కోసం, ఇన్సూరెన్స్ కోసం చేసుకున్న దరఖాస్తులను బయట పడేశారు. ఎన్నోఏళ్లుగా ఉన్న ఫైల్స్, బుక్స్ బయట పడేశారు. వాటిని చెదలు పట్టి పుస్తకాలను నాశనం చేస్తున్నా అక్కడి సిబ్బంది పట్టి పట్టనట్లు ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో పరి శుభ్రతకు తిలోదకాలు ఇచ్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెత్తా చెదారాలకు నిలయంగా కార్యాలయాలు మారుతున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

లేబర్ ఆఫీస్‌లోని వరండాలో పడేసిన బుక్స్, ఫైల్స్, ధ్రువపత్రాలు

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

శ్రీశైలం, మహానంది, యాగంటిలో లక్ష దీపోత్సవం, జ్వాలా తోరణం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో వైభవంగా కార్తీకమాసోత్సవాలు భక్తులు జరుపుకుంటున్నారు. ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించారు. వేకువజాము నుంచే పాతాళగంగలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తెల్లవారు జామున 4 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు, సాయంకాలం 5.30 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనానికి అనుమతి ఏర్పాటు చేశారు. భక్తులందరికీ స్వామివార్ల అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించారు. క్యూ కాంప్లెక్స్‌లో భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం అందజేస్తున్నారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పాతాళ గంగ వద్ద నదీమ తల్లికి హారతి సంప్రదాయ పద్ధతిలో జరిగింది. సాయంత్రం జ్వాలా తోరణం కార్యక్రమం జరిగింది. పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా లక్షదీపోత్సవం, దశ విధ హారతులను నిర్వహించారు. భక్తులను అలరించేందుకు శ్రీశైల దేవస్థానం దక్షిణ మాడ వీధిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

మహానంది : మహానంది పుణ్య క్షేత్రంలో ఆదివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైభవంగా తోరణం, కోటి దీపోత్సవం కార్యక్రమం జరిగింది. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు సమేతంగా కార్తీక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరి చేత ఆలయ ప్రధాన అర్చకులు అర్జున శర్మ, వేద పండితులు రవిశంకర్ అవధాని బృందం గర్భగుడిలో గణపతి పూజతో పాటు వివిధ రకాల పూజలు నిర్వహించారు. అంతకుముందు అఖండ దీపంతో కాగడను తీసుకొని నవ వినాయకుని విగ్రహాల వద్ద రాజగోపురం ముందు సిద్ధంగా ఉంచిన జ్వాలా తోరణాన్ని వెలిగించారు. కామేశ్వరి దేవి మహానందీశ్వర స్వామి వారికి తొట్టి హారతినిచ్చి పూజలు ఆచరించారు.

యాగంటిలో ఆకాశ దీపాన్ని వెలిగించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని దంపతులు

లక్ష దీపోత్సవంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని దంపతులు

బనగానపల్లె : మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమమహేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక వసతులను కల్పించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో క్షేత్రానికి ఎగువన ఎర్రమల పర్వత గిరుల్లో ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ, దాతల సహకారంతో స్తూపంవద్ద సాయంత్రం 5.30 గంటలకు ఆకాశ మహాదీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానంలో 6.30 గంటలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు లక్ష దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. లక్ష దీపోత్సవంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద రెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, గుండ్ల శింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత రెడ్డి, పారిశ్రామిక వేత్త, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, మల్కి రెడ్డి దస్తగిరి రెడ్డి, ఆలయ పాలకమండలి, సిబ్బంది సభ్యుల పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో జ్వాలా తోరణ దృశ్యం

లక్ష దీపోత్సవంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు

చౌడేశ్వరి దేవస్థానంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ

నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి సహస్ర దీపాలంకరణ సేవ, ఊయల సేవ కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందం రెడ్డి సహస్ర దీపాలంకరణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **చాగలమర్రి :** మండలంలోని శివాలయాల్లో ఆదివారం కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే స్థానిక చిన్న మఖానంకాలనీలో వెలసిన పాత శివాలయంలో రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పండితులు నాగభూషణం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్తీకదీపం జ్వాలా తోరణం, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైసిపి పాలనలో 74 మంది బిసిల హత్యలు

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

'నా బిసి.. నా బిసి అంటూ జగన్ రెడ్డి బిసిల గొంతు కోస్తున్నాడు.. నాలుగున్నరేళ్ల సైకో సిఎం పాలనలో 75 మంది బిసి నేతలు హత్యలకు గురయ్యారు..' అని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో 75 మంది బిసిలు హత్యకు గురయ్యారని, మరో 5 వేల మంది బిసిలపై దాడులు జరిగాయని తెలిపారు. కొలిమిగుండ్ల మండలం చింతాలయపల్లె గ్రామానికి చెందిన వడ్డే సుబ్బారావును అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన ఉమ్మడి దస్తగిరి, ఉమ్మడి గుర్రమ్మలపై వైసీపీ నాయకులు దాడి చేసి తిరిగి వారి మీదే అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. ఎస్సై వైసీపీ నాయకులకు తొత్తుగా మారి ఉమ్మడి గుర్రమ్మని అసభ్య పదజాలంతో అవమానిస్తే అది భరించలేని ఉమ్మడి దస్తగిరి, ఉమ్మడి గుర్రమ్మలు పోలీస్ స్టేషన్‌లోనే పురుగుల మందు తాగగా దస్తగిరి మరణించాడని తెలిపారు. అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన బోయిన గుర్రప్ప, బోయిన ప్రభాకర్, పశుపల్ల శ్రీనివాసులు, పశుపల్ల వేణు, గద్దె మధుశేఖర్, పోతుగంటి నరసింహులు, చిన్న హుస్సేన్, బోయిన కృష్ణుడు, బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెం గ్రామం చెందిన చెన్నబోయిన సుబ్బారాయుడు, చెన్నబోయిన మద్దిలేటి స్వామి, చెన్నబోయిన మౌలాలి, చెన్నబోయిన పుల్లమ్మ, చిన్నరాజుపాలెంకి చెందిన పోతుగంటి గోవింద్, నీరుకట్టి రామాంజనేయులు, పోతుగంటి కృష్ణ వంటి బీసీలపై అక్రమ కేసులు పెట్టి చిత్రవధకు గురి చేస్తున్న రాక్షస ప్రభుత్వం ఈ జగన్ ప్రభుత్వమని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే బిసిల భద్రత కోసం రక్షణ చట్టం తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, నాయకులు బెలూం హుస్సేనీ, పసుపల బాలనాయుడు, వేములపాడు గురప్ప, మంగంపేట శ్రీనివాసులు, కృష్ణగిరి రంగస్వామి యాదవ్, యనకండ్ల మంటి వీరయ్య యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

మొక్కజొన్నలో కత్తెర పురుగు

- రసాయన మందులు పిచికారి చేసినా తగ్గని ఉధృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మండలంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు అధికంగా ఆశించింది. కత్తెర పురుగు నివారణ కోసం రైతులు అనేక మందులు పిచికారి చేసినా పురుగు ఉధృతి తగ్గడం లేదు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. బనగానపల్లె మండలంలో బోర్లు, ఎస్ఆర్బిసి కాల్వ కింద 2 వేల ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు. సాగు చేసిన పది రోజుల నుండే కత్తెర పురుగు పంటను తినేస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అనేక రసాయన మందులను పిచికారి చేసినా పురుగు ఉధతి తగ్గడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల రసాయన పురుగుల మందులను పిచికారి చేస్తున్నా పురుగు ఉధృతి తగ్గడం లేదని మొక్కలను మొత్తం తినేస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు ఉధృతి నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ ఎస్.జి. 80 గ్రాములు లేదా స్పైనోసాడ్ 45 ఎస్.సి. 60 మిల్లీలీటర్లు లేదా క్రూరం క్లోరాం ట్రలిప్రోల్ 80 మిల్లి లీటర్లు ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆకులు బాగా తడిచేటట్లు, సుడుల్లో మందు పడే విధంగా పిచికారి చేయాలన్నారు. చాలామంది రైతులు సుడుల్లో మాత్రమే నేరుగా మందు పోయడం వల్ల ఆకులపై ఉన్న గుడ్లు నాశనం కావడం లేదని తెలిపారు.

కత్తెర పురుగు ఆశించిన మొక్కజొన్న పంట

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపల్లి : మండలంలోని గోకవరం గ్రామ శివారులో ఉన్న గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాలలో సేవా భారతి, శ్రీ అశ్విని హాస్పిటల్ కర్నూలు వారిచే క్షయ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సేవా భారతి ప్రతినిధి రఘురామయ్యలు మాట్లాడారు. రెండు మాసాలకు క్రితం ప్రారంభించిన క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య స్థితిలను వైద్యులు పరీక్షలు చేసినట్లు చెప్పారు. నల్లమల అటవీప్రాంతంలో ఉన్న క్షయవ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని తెలిపారు. మందులతో పాటు సంస్థ తరుపున పోషకాహారాన్ని పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సేవా భారతి పెద్దలు జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రఘురాములు, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సిసి డే వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని రోటరీ ఆరోగ్య వేదిక వద్ద ఆదివారం 75వ ఎన్‌షిసి డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ టౌన్ సిఐ రమేష్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం స్థానిక ప్రజ్ఞా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడెట్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి విన్యాసాలను ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఎన్సిసి ప్రాముఖ్యతను గురించి ప్రజ్ఞ కళాశాల చైర్మన్ నరసింహారెడ్డి వివరించారు. కార్యక్రమంలో ప్రజ్ఞా విద్యా సంస్థల డైరెక్టర్ హేమలతా రెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, న్యాయవాదులు సుబ్బారెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మెడిక్యూర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మహానంది : మండలంలోని గాజులపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్‌లో ఆదివారం నంద్యాల మెడిక్యూర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 150 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. బిపి, షుగర్ ,గుండె వ్యాధి, మోకాళ్ళ నొప్పులకు ఉచితంగా పరీక్షలు మందులు అందించారు. అలాగే చిన్న పిల్లలకు కడుపులో నొప్పి, సీజనల్ జ్వరాలు, దగ్గు, అయాసానికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు ఉదయ బిందు, సునీల్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, నంద్యాల మెడిక్యూర్ హాస్పిటల్ మేనేజింగ్ పార్ట్నర్ మసూల్దార్ అబ్దుల్ రహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానానికి రూ.40 వేలు విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానానికి భక్తులు రూ. 40 వేలు విరాళం ఇచ్చినట్లు రామానుజన్ ఆదివారం తెలిపారు. కోవెలకుంట్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కరిమద్దెల రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి తమ్ముడు కరిమద్దెల గోపాలకృష్ణుడు ఆలయ నిత్య అన్నదాన సత్రానికి రూ. 40 వేలు నగదును ఆలయ అర్చకులకు విరాళంగా అందజేశారు.

ఎదురెదురుగా వాహనాలు ఢీ - తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - మహానంది : రెండు కార్లు ఢీకొన్న సంఘటన నంద్యాల-గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్డులో ఆదివారం చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువు మలుపు వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. నంద్యాల నుంచి మార్కాపురం వెళ్తున్న కారు లారీని తప్పించబోయి అదే సమయంలో మార్కాపురం నుంచి నంద్యాలకు వస్తున్న మరో కారును ఢీకొంది. ఘటన స్థలానికి మహానంది రోడ్డు భద్రత విభాగం సిబ్బంది చేరుకుని విచారణ చేపట్టారు.

వైసిపి జెండాను ఎగురవేస్తున్న మండల అధ్యక్షులు రామలింగేశ్వర్ రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

- వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మిట్టకందాల, మద్దూరు గ్రామాలలో జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామలింగేశ్వర్ రెడ్డి హాజరై వైసిపి జెండాను ఎగరవేశారు. గ్రామంలోని ఐదు ఇళ్ల పైన వైసిపి జెండాలను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ నాడు టిడిపి ప్రభుత్వానికి నేడు వైసిపి ప్రభుత్వానికి తేడాను వివరించారు. విద్య, వైద్యానికి సిఎం పెద్దపీట వేశారని తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదం జగనన్నకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టకందాల సర్పంచ్ చింతల నారాయణ, మద్దూరు సర్పంచ్ అత్తరున్నీ సాబి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ రావు, చెలిమిల్ల ఎంపిటిసి సురేష్, మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోపాల్, వైసిపి మండల నాయకులు బంగారు భాష, జబ్బారు, మహానంది రెడ్డి, ఎల్లా గౌడు, అంబయ్య, దర్గయ్య, పుల్లయ్య, బాలునాయక్, హుస్సేను, చౌడయ్య, ఓబన్న గౌడ్, నరసింహులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ఘనపురం గ్రామంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలకు టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు గౌర వెంకట్ రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ నాయకులు బండి జయరాజ్ ఆదివారం హాజరయ్యారు. పెళ్లి రిసెప్షన్ వేడుకల్లో వారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిత్త జయసూర్య, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, నాయకులు పలుచాని జనార్దన్ రెడ్డి, పగడం శేఖర్, లక్ష్మయ్య, వెంకట స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులతో గౌరు వెంకటరెడ్డి, బండి జయరాజ్

శాలివాహనులు అన్ని రంగాల్లో రాణించాలి : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

కుమ్మర శాలివాహనలు అన్ని రంగాల్లో రాణించాలని వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న బ్రహ్మంగారి నేలమఠంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాలుగవ కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం యాగంటిలో కాకుండా పట్టనంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘంనకు కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు స్థలం కేటాయిస్తామని తెలిపారు. కుమ్మరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎంతో సహాయ సహకారాలు అందించారని, వాలంటరీలుగా, అంగన్వాడీ ఆయాలుగా, ఇతర ఉద్యోగాలు చేర్పించినట్లు తెలిపారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య మాట్లాడుతూ విద్యలో రాణించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం పదివేల రూపాయలను బహుమతిగా ఇస్తామని తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివరాం, గౌరవ సలహా దారులు నాగరాజు, ప్రచార కార్యదర్శి వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు నాగభూషణం, నాయకులు వెంకటసుబ్బయ్య, జ్యోతీశ్వర్, చిన్నయ్య, సొంగల రవి, వెంకటాపురం హరి , బాస్కర్, నందివర్గం వార్డు మెంబెర్ శిరీష, శివుడు, బాలరాం, సోమేష్, పాతపాడు కుమ్మరి మహేష్, శివరామకృష్ణుడు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి,

బహుమతులను అందజేస్తున్న శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు

రైతుల సంక్షేమానికి పెద్దపీట : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

జగనన్న ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎంపీపీ వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబులాల్‌లు తెలిపారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలో వైసీపీ నాయకులు, జలకళ నియోజకవర్గ కాంట్రాక్టర్ వెంకటరమణ ఏర్పాటు చేసిన వెంకటేశ్వర బోర్‌వెల్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంతవరకు రైతుల పొలాల్లో వైసీపీ ప్రభుత్వం సుమారు 350 బోర్లు వైఎస్ఆర్ జలకళ ద్వారా వేసిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రఫీ, సర్పంచ్ గోవిందయ్య, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సాగు నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,వైసీపీ నాయకులు ప్రభుకాంత్, మనోహర్‌రెడ్డి, ఓబులేస్, గేట్లమాబు, ఖాధర్‌బాష, మాబుసున్న షబ్బీర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, వార్డు సభ్యులు బ్రాందిన్, షరీప్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సాంప్రదాయాలను మరవకూడదు

ప్రజాశక్తి - బేతంచర్ల

ప్రపంచ దేశాలకు ఆదర్శమైన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ఎప్పటికీ మరవకూడదని, తరతరాలు కొనసాగిస్తూ ఉండాలని ఆంధ్రప్రదేశ్ కమ్మ సంఘం ప్రధాన వక్త బెజవాడ వెంకటరావు అన్నారు. ఆదివారం బేతంచెర్ల కర్నూలు రోడ్డులో గల షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో డోన్ నియోజకవర్గం కమ్మ సంఘం కార్యకర్తలకు, కుటుంబాలకు కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకటకృష్ణ, రవి, హుస్సేన్ రెడ్డి, పోలూరి రాఘవరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కె.మద్దిలేటికి అనారోగ్యంతో కాలు తీసేయడంతో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. బాధితుడికి ఆర్థిక సాయం అందించి అన్ని విధాలా ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బొబ్బల బాల తిమ్మారెడ్డి, బొబ్బల మదన గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని సుంకేసుల గ్రామంలో అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గ్రామానికి చెందిన దశరథ రామయ్య, చక్రపాణి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

5వ పేజీ తరువాయి...అబ్దుల్ షకూర్, కౌన్సిలర్లు ఉండవల్లి ధర్మారెడ్డి, మొల్ల జాకీర్ హుస్సేన్, వైసీపీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సాలెహ బేగం అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.ఆనందరావు, లైబ్రేరియన్ కృష్ణుడు, అధ్యాపకులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి రాజ్ కుమార్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు దినేష్ గౌడ్, నాగేంద్ర, దారా హరినాథ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు వైఎస్ఆర్ రఫీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, పట్టణ జేసీసీ కన్వీనర్ కురుకుంద హరి, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజ వర్ధన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో :** పట్టణంలోని పాతపేట నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాబూ రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళు లర్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శివప్రసాద్ లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు, టి.శ్రీనివాసులు, సంజీవరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటరమణ, సుబ్బారెడ్డి, వెంకటలక్ష్మీ, రాధ, అల్లిపీర, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయ సుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి,లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్, మునిరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిలు నివాళులర్పించారు. ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు మూర్తుజావలి, మైనార్టీ చైర్మన్ ఎస్ కాజా హుస్సేన్, బీరెల్లి నాగేశ్వర్ రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, రామచంద్రుడు, నాగరాజు, వెంకటేశ్వర్లు, చింతల నాగిరెడ్డి, సందాని భాషా, సచివాలయాల పట్టణ కన్వీనర్ చంద్రశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులోని అంబేద్కర్ విగ్రహానికి వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి నివాళులర్పించారు. అలాగే తుమ్మలూరు గ్రామంలో సర్పంచి వరప్రసాదరావు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా నాయకులు అంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు, వైసిపి నాయకులు నివాళులర్పించారు. **ఆత్మకూర్ :** పట్టనంలోని పాత బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డిలు నివాళ్లులర్పించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, మహిళా నాయకురాలు దుర్గమ్మ, పరిమళ తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ చిత్రపటాలకు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నివాళ్లులర్పించారు. నవీన్, పాటి, రామకృష్ణయ్య, ఓబులేసు, ముస్తాక్, శంకరయ్య, మద్దిలేటి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** పట్టణంలోని పడకండ్ల సమీపంలో ఉన్న కెపిజి పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

డోన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్ : మాట్లాడుతున్న హెచ్‌ఎం ఎం.వెంకట సుబ్బారెడ్డి

పగిడ్యాల : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పాములపాడులో నివాళ్లులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరులో నివాళ్లులర్పిస్తున్న నాయకులు